రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌కు అగ్రహారం విద్యార్థి

ప్రజాశక్తి - ఉండి

రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎన్‌ఆర్‌పి అగ్రహారం పాఠశాల విద్యార్థి వి.సింహాద్రి అప్పన్న ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముక్కు వెంకట సత్యనారాయణ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 22, 23 తేదీల్లో భీమవరం మండలం చినఅమిరం జెడ్‌పి హైస్కూల్లో నిర్వహించిన జిల్లాస్థాయి సైన్స్‌ఫెయిర్‌లో వ్యక్తిగత విభాగంలో తమ పాఠశాల చెందిన అప్పన్న ప్రథమ స్థానం సాధించినట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ ఈనెల 28, 29 తేదీల్లో కడపలో జరుగుతుందని, అందులోనూ విశేష ప్రతిభకనబర్చి పాఠశాలకు రాష్ట్రస్థాయిలో పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అప్పన్నను, సహకరించిన పాఠశాల ఉపాధ్యాయులు ఎన్.సుబ్బరాజును పలువురు అభినందించారు.

పండుగకు ధరాఘాతం..!

ఆకాశాన్నంటుతున్న నిత్యావసరాల ధరలు
కందిపప్పు కిలో రూ.175, పెసరపప్పు రూ.125పైనే
వంటనూనె కిలో రూ.120పైమాటే
గ్యాస్ సిలిండర్ ధర రూ.980
కూరగాయల ధరల పరిస్థితీ అదేతీరు
పిండివంటలు, కొత్త బట్టలకు అంతా దూరం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

క్రిస్మస్, సంక్రాంతి పండుగలను సామాన్య ప్రజానీకం సంతోషంగా జరుపుకోలేని పరిస్థితి కన్పిస్తోంది. నిత్యావసర వస్తువులతోపాటు అన్నిరకాల ధరలు పెరుగుదల సామాన్య ప్రజానీకాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. సామాన్యులు ఎక్కువగా జరుపుకునే పండుగ క్రిస్మస్, సంక్రాంతి. క్రైస్తవ సోదరులు క్రిస్మస్ పండుగను అత్యంత వైభవంగా జరుపుకోవాలని తహతహలాడతారు. ప్రతిఒక్కరూ తమ బంధువులను పండుగకు ఇంటికి పిలుచుకుని ఆనందంగా గడుపుతారు. పిండివంటలు చేసుకోవడంతోపాటు కొత్త బట్టలు పెద్దఎత్తున కొనుగోలు చేస్తారు. అయితే అందనంత ఎత్తుకు అన్నిరకాల ధరలు పెరిగిపోవడంతో సామాన్య ప్రజానీకం ఇళ్లలో పండుగ సందడి కానరావడం లేదు. బహిరంగ మార్కెట్లో కిలో కందిపప్పు రూ.180 పలుకుతుండగా, పెసరపప్పు రూ.125, వంటనూనె రూ.120కుపైగా, బెల్లం కిలో రూ.50, మినపప్పు రూ.120 ఇలా అన్ని రకాల ధరలు ఆకాశంలో ఉన్నాయి. మోడీ సర్కార్ వచ్చిన తర్వాత రూ.430 ఉండే గ్యాస్ సిలిండర్ కాస్తా ప్రస్తుతం రూ.980కు చేరింది. ఏదైనా పిండివంట చేయాలంటే తక్కువగా లెక్కించినా రూ.ఐదు వేలు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉంది. దీంతో పిండి వంట చేసేందుకు సామాన్య ప్రజానీకం ముందుకు అడుగువేయలేని దుస్థితి. క్రిస్మస్‌కు కొత్త బట్టలు ఎక్కువగా కొనుగోలు చేస్తారు. గతంలో రూ.500 పలికే బట్టలు ఇప్పుడు రూ.వెయ్యికి చేరాయి. చిన్న పిల్లల దుస్తులైతే మరింత ధర పలుకుతున్నాయి. దీంతో సంతోషంగా జరుపుకోవాల్సిన పండుగ వేళ సామాన్య కుటుంబాలు నిరాశ, నిస్పృహల నడుమ కొట్టుమిట్టాడుతున్నాయి. కుటుంబం అంతా బట్టలు కొనుగోలు చేసుకోకుండా పిల్లల వరకూ కొనుగోలు చేసి చాలా కుటుంబాలు సర్దుకున్న పరిస్థితి కన్పిస్తోంది. ధరల పెరుగుదలతో పిండివంటలు చేసుకునే అవకాశం లేకపోవడంతో రెడీమేడ్‌గా తయారుచేసిన పిండివంటలను ఏదో కొద్దిగా కొనుగోలు చేసి కాలం గడిపేస్తున్నారు. బంధువులను సైతం పండుగకు పిలవడం మానేశారు. కుటుంబమంతా బట్టలు కొనుగోలు చేసుకుని, పిండి వంటలు వండుకుని సంతోషంగా జరుపుకోవాలంటే ప్రస్తుత ధరలతో కనీసంగా రూ.20వేలు పైనే ఖర్చవుతోంది. అంత ఖర్చు చేసే పరిస్థితిలో సామాన్య కుటుంబాలు లేవు. కూరగాయల ధరలు సైతం విపరీతంగా పెరిగిపోయాయి. కిలో అల్లం రూ.130 పలుకుతుండగా, వంకాయలు కిలో రూ.64, క్యారెట్ కిలో రూ.60, కాకర కిలో రూ.60, చిక్కుడు కిలో రూ.120, బీన్స్ కిలో రూ.74 ఇలా అన్ని రకాల కూరగాయల ధరలు సామాన్యునికి అందనంత ఎత్తుకు ఎగబాకాయి. నిత్యావసరాల ధరలతోపాటు అన్ని వస్తువుల ధరలు పెరగడానికి ప్రధాన కారణం పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగిపోవడమే. మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత లీటర్ పెట్రోల్ రూ.120కు చేరువకాగా డీజిల్ రూ.వంద పలుకుతోంది. దీంతో రవాణా ఛార్జీలు విపరీతంగా పెరిగిపోయాయి. దీంతో నిత్యావసర, కూరగాయల ధరలు సైతం అందనంత ఎత్తుకు చేరుకుంటున్నాయి.

తగ్గిన వేతనాలు.. పెరిగిన ధరలు

కరోనా తర్వాత ఉపాధి అవకాశాలు దెబ్బతిని సామాన్య కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఆక్వాతోపాటు అనేక పరిశ్రమల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకూ పని చేసినా రోజుకు రూ.220కు మించి వేతనం ఇవ్వడం లేదు. నెలంతా కష్టపడినా రూ.ఆరు వేలు రావడం గగనంగా మారింది. ఆక్వా చెరువులు పెరిగిపోవడంతో వ్యవసాయ కూలీలకు పనులు తగ్గిపోయాయి. దీంతో ఎంత కూలి ఇస్తే అంతే కూలికి పనికి వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. కుటుంబమంతా కష్టపడితే నెలకు రూ.పది వేలు సంపాదించడం గగనంగా మారింది. ఇలాంటి కుటుంబాలు పెరిగిన ధరలతో రూ.వేలు ఖర్చు పెట్టి పండుగను సంతోషంగా ఏవిధంగా జరుపుకుంటాయో ప్రభుత్వాలే చెప్పాల్సి ఉంది. సామాన్యులకు ఉచితంగా ఏదో ఇచ్చేస్తున్నట్లు గొప్పలు చెబుతున్న ప్రభుత్వాలు, ధరల రూపంలో పీల్చిపిప్పి చేస్తున్నాయి. దీంతో ఒకప్పుడు ఎంతో సంతోషంగా జరిగే పండుగలు నేడు వెలవెలబోతున్నాయి.

తాడేపల్లిగూడెంలో చెవిలో పువ్వులతో నిరసన

సమ్మె ఆపేది లేదు

12వ రోజు కొనసాగిన అంగన్వాడీల సమ్మె

తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె శనివారం 12వ రోజుకు కొనసాగింది. భీమవరంలో అంగన్‌వాడీల సమ్మె శిబిరాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం సందర్శించి మద్దతు తెలిపారు. గణపవరంలో రైతు నేత, పాలకొల్లులో రైస్‌మిల్లు కార్మికులు, మొగల్తూరులో ఆశాలు, అత్తిలిలో కెవిపిఎస్, సిఐటియు నేతలు సంఘీభావం తెలిపారు. పెంటపాడు, తాడేపల్లిగూడెంల్లో చెవిలో పువ్వులు పెట్టుకుని, నరసాపురంలో మెడలో ఎర్ర రిబ్బన్లు వేసుకుని నిరసన తెలిపారు.

కులాల కార్పొరేషన్ల వల్ల ఒరిగిందేమీ లేదు

ప్రభుత్వ వైఖరి మారకపోతే గుణపాఠం తప్పదు
కల్లుగీత కార్మికసంఘం జిల్లా మహాసభలో మాజీ ఎంఎల్‌ఎ దిగుపాటి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

కులాల కార్పొరేషన్ల వల్ల ఒరిగిందేమీ లేదని, కల్లుగీత కార్మికుల పట్ల ప్రభుత్వ వైఖరి మారకపోతే వచ్చే ఎన్నికల్లో గుణపాఠం తప్పదని కల్లుగీత కార్మిక సంఘం మాజీ జిల్లా గౌరవాధ్యక్షులు, మాజీ ఎంఎల్‌ఎ దిగుపాటి రాజగోపాల్ హెచ్చరించారు. శనివారం ఆ సంఘం 31వ జిల్లా మహాసభ పట్టణంలో ఉద్యమ నిర్మాత ఎస్ఆర్.దాట్ల నగర్ (ఛాంబర్ ఆఫ్ కామర్స్ హాల్)లో ఉత్సాహపూరితంగా సాగింది. ఈ మహాసభకు జిల్లా నలుమూలల నుంచి గీత కార్మికులు తరలొచ్చారు. తొలుత సంఘ పతాకాన్ని సంఘ సీనియర్ నాయకులు కేతా సూర్యారావు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన మహాసభకు జిల్లా అధ్యక్షులు కామన మునిస్వామి, నేతలు కడలి పాండు, బొక్కా చంటి అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. కార్యకలాపాల నివేదికను జిల్లా కార్యదర్శి జుత్తిగ నరసింహామూర్తి ప్రవేశపెట్టారు. ముఖ్యఅతిథి దిగుపాటి రాజగోపాల్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికీ లక్షలాది మంది కల్లుగీత కార్మికులు తమ వృత్తిలో స్వయం ఉపాధి పొందుతున్నారన్నారు. పాదయాత్రలో నాడు జగన్ ఇచ్చిన హామీలు ముఖ్యమంత్రి అయ్యాక పూర్తిగా గాలికొదిలేశారని మండిపడ్డారు. పైగా కిస్తీలు రద్దు చేసి తాటిచెట్లుపై హక్కు లేకుండా చేసి వృత్తిని దారుణంగా దెబ్బతీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లాక్‌డౌన్ కాలంలో పక్క రాష్ట్రాలు గీత కార్మికులకు అండగా నిలిస్తే ఇక్కడి వైసిపి ప్రభుత్వం సుమారు 40 రోజులు కల్లు గీతపై ఆంక్షలు విధించి తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందన్నారు. అన్నదమ్ములుగా ఉన్న గీత కార్మికులను కార్పొరేషన్ల పేరుతో విడగొట్టారని, వాటివల్ల ఉపయోగం ఏమీ లేదని విమర్శించారు. జిల్లా కార్యదర్శి జుత్తిగ నరసింహామూర్తి మాట్లాడుతూ సంఘం పోరాటం వల్ల వేలంపాటలు రద్దు చేయించి వారందరికీ గుర్తింపు కార్డులు సాధించగలిగామన్నారు. ప్రతి సొసైటీకీ చెట్లు పెంచుకునేందుకు ఐదెకరాల భూమి ఇవ్వాలని జిఒ 560 సాధించినా పాలకులు అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యనిషేధం పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి ఎనీ టైం మద్యం తరహాలో విచ్చలవిడిగా అమ్మకాలు సాగించడం దారుణమన్నారు. కల్లు అమ్మకాలను దెబ్బతీస్తూ గీత కార్మికుల కుటుంబాలను నట్టేట ముంచుతున్న ప్రభుత్వ వైఖరి మార్చుకోకపోతే గుణపాఠం తప్పదన్నారు. ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంవీ నాలుగున్నరేళ్లలో గీత కార్మికుల సంక్షేమం కోసం ఏం చేసిందో చెప్పాలన్నారు. కేరళలో మాదిరిగా కల్లుగీత వృత్తికి రక్షణ కల్పించి ఉపాధికి గ్యారంటీ ఇవ్వాలని, కల్లుగీత సహకార సంఘాలను మరింత పటిష్టపరచాలని ఆయన డిమాండ్ చేశారు. సభానంతరం సీనియర్ కల్లుగీత కార్మికులకు శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. మహాసభ పలు తీర్మానాలను ఆమోదించింది. మహాసభలో కౌలురైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేతా గోపాలన్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయకులు బొంతు శ్రీనివాస్, మామిడిశెట్టి నాగభూషణం, దాసరి సూరిబాబు, కొండవీటి శ్రీనివాసరావు, పట్టణ పౌరసమాఖ్య జిల్లా కన్వీనర్ ఎం వైకుంఠరావు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి షేక్ వలీ, రైతుసంఘం నాయకులు చెల్లబోయిన వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



సీనియర్ నేతలకు సత్కారం

మాట్లాడుతున్న రాజగోపాల్

ప్రతిభాపాటవాల వెలికితీతకు బాలోత్సవాలు దోహదం

తహశీల్దార్ పిఎమ్‌డి.ప్రసాద్
వైభవంగా తణుకు బాలోత్సవం ప్రారంభం

విద్యార్థులు నృత్య ప్రదర్శన

ప్రజాశక్తి - తణుకు

బాలల్లోని ప్రతిభా పాటవాలను వెలికి తీయడానికి బాలోత్సవాలు దోహదపడతాయని తహశీల్దార్ పిఎమ్‌డి.ప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో శ్రీశ్రీ సేవా విజ్ఞాన కేంద్రం, రోటరీ క్లబ్ ఆఫ్ తణుకు, మానవత సంయుక్త ఆధ్వర్యాన తణుకు బాలోత్సవం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బాలల్లోని మేధాశక్తి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల వెలుగులోకి వస్తుందన్నారు. వ్యాసరచన, ఉపన్యాసం, నాటికలు, ఏకపాత్రాభినయం, క్విజ్, సంగీతం, నృత్యం, కోలాటం వంటి 20 అంశాల్లో ఈ పోటీలు జరుగుతున్నాయన్నారు. ఈ పోటీలు ఏడు వేదికలపై జరుగుతున్నాయని, సుమారు 1500 మంది విద్యార్థులు పాల్గొంటున్నారని చెప్పారు. ఈ బాలోత్సవం ఆదివారం కూడా కొనసాగుతుందని బాలోత్సవ నిర్వహణా కమిటీ ప్రధాన కార్యదర్శి పి దక్షిణామూర్తి తెలిపారు. విజేతలకు ఆదివారం మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చేతుల మీదుగా బహుమతి ప్రదానోత్సవం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కార్యదర్శి పిఎల్.నరసింహారావు, బోయ్స్ హైస్కూల్ హెడ్మాస్టర్ కె.పద్మావతి, ఎంఇఒ మురళి సత్యనారాయణ, డాక్టర్ చంద్రప్రసాద్, ఎస్.శ్రీనివాస్, అమరావతి బాలోత్సవ నిర్వాహకులు పిన్నమనేని మురళీకృష్ణ, నరసింహారావు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కాంతార వేషధారణ

వేదికపై ప్రముఖులు

29న సిఎం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు : జెసి



సూచనలిస్తున్న జెసి రామ్‌సుందర్‌రెడ్డి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ఈ నెల 29న భీమవరంలో సిఎం జగన్ పర్యటనా ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్‌సుందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక బైపాస్ రోడ్డులోని గ్రంధి వెంకటేశ్వరరావు ప్రభుత్వ జూనియర్ కాలేజీ వెనుక లేఅవుట్‌లో సభా వేదికను, లూథరన్ హైస్కూలు గ్రౌండ్‌లో హెలిప్యాడ్‌ను జెసి అధికారులతో కలిసి పరిశీలించారు. సభాస్థలి, హెలిప్యాడ్‌లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనా ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. సభాస్థలి ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, బారికేడ్లు తదితర ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సభాస్థలిని సుందరీకరణ చేయాలని, ఎక్కడా ఎటువంటి లోటుపాట్లూ లేకుండా చూడాలని అన్నారు. శాఖలవారీగా కేటాయించిన పనులను అత్యంత బాధ్యతతో అధికారులు పూర్తి చేయాలన్నారు. హెలిప్యాడ్ నుండి సభాస్థలి వరకు పూర్తిస్థాయిలో శానిటేషన్, సుందరీకరణ చేపట్టాలని మున్సిపల్ అధికారులను జెసి ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ కె.శ్రీనివాసులురాజు, డిప్యూటీ ట్రెయినీ కలెక్టర్ కానాల సంగీత్‌మాధుర్, ఆర్అండ్‌బి శాఖాధికారి బి.లోకేశ్వరరావు, తహశీల్దార్ వై.రవికుమార్, మున్సిపల్ ఇంజినీర్ పి.త్రినాధరావు, అధికారులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఎ ఉద్యోగుల సమ్మె బాధ్యత ప్రభుత్వానిదే

ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు
కొనసాగిన ఎస్ఎస్ఎ ఉద్యోగుల సమ్మె

ఎస్ఎస్ఎ ఉద్యోగుల ప్రదర్శన

ప్రజాశక్తి - భీమవరం రూరల్

సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల చేపట్టిన సమ్మెకు బాధ్యత ప్రభుత్వానిదేనని పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు (ఐవి) అన్నారు. సమగ్రశిక్ష అభియాన్ ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు ఎంఎల్‌సి శనివారం సంఘీభావం తెలిపారు. తొలుత ఎస్ఎస్ఎ ఉద్యోగులతో కలిసి కలెక్టరేట్ సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐవి మాట్లాడుతూ సుమారు పదేళ్లకుపైగా పని చేస్తున్న ఎస్ఎస్ఎ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు అరకొర వేతనాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నాలుగన్నరేళ్లలో వీరికోసం జగన్ ఆలోచన చేయకపోవడం బాధాకరమన్నారు. ఉద్యోగులు సమ్మెలో ఉంటే ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. నెలలు తరబడి జీతాల బకాయిలు ఉంటే ఉద్యోగులు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి.గోపాలన్, యుటిఎఫ్ జిల్లా కోశాధికారి సిహెచ్.పట్టాభిరామయ్య, ఎస్ఎస్ఎ ఉద్యోగులు జెఎసి జిల్లా అధ్యక్షులు షేక్ బావాజీ, నాయకులు రాజేంద్ర, నాగలక్ష్మి, శ్రీనివాస్, స్పందన, కాండ్రేగుల శ్రీనివాసు, చినిమిలి నాగార్జున, జగన్నాథం, విజయ మోహన్, ఎం.కృష్ణ, జి.సురేష్, తోటబాబు, బి.శ్రీనివాస్, అరవింద్ నాయకత్వం వహించారు.

'ఆడుదాం ఆంధ్రా'ను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

'ఆడుదాం ఆంధ్రా' విజయవంతానికి సమిష్టిగా కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్‌సుందర్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ నెల 26 నుండి ప్రారంభించనున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంపై శనివారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 'ఆడుదాం ఆంధ్రా'ను ప్రతి సచివాలయ పరిధిలో గ్రాండ్‌గా ప్రారంభించాలన్నారు. రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో టీముల ఏర్పాటు నూరుశాతం పూర్తి కావాలన్నారు. క్రీడా పోటీలను నిర్వహించే గ్రౌండ్లను శుభ్రంగా సిద్ధం చేసుకోవాలన్నారు. సమావేశంలో ట్రెయినీ డిప్యూటీ కలెక్టర్ కె.సంగీత్‌మాధుర్, డిఇఒ ఆర్.వెంకటరమణ, భీమవరం డిఎల్‌డిఒ ఎ.అప్పారావు, చీఫ్ కోచ్ డాక్టర్ దుర్గారావు, వివిధ పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

మహిళల వస్త్రాలంకరణ ఒక సంప్రదాయం

మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు
గౌరీ సిల్క్స్ షోరూమ్ ప్రారంభోత్సవంలో నటి అనసూయ



ప్రారంభోత్సవంలో మోషేన్‌రాజు, అనసూయ

ప్రజాశక్తి - భీమవరం రూరల్

పట్టణంలోని జెపి రోడ్డులో కాంచీపురం గౌరీ సిల్క్స్ కంచి పట్టుచీరల షోరూమ్‌ను సినీనటి అనసూయభరద్వాజ్, శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అనసూయ మాట్లాడుతూ భీమవరం అంటేనే మర్యాదలకు పుట్టినిల్లు అని, ఇక్కడ ఆదరాభిమానాలు చూస్తుంటే ఎన్నిసార్లయినా ఇక్కడికే రావాలని అనిపిస్తుందని అన్నారు. శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు మాట్లాడుతూ మహిళల వస్త్రాలంకరణ ఒక సంప్రదాయమని, కాంచీపురం గౌరీ సిల్క్స్ నాలుగో బ్రాంచి భీమవరంలో ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో షోరూమ్ నిర్వాహకులు గుండు కిరణ్, కిషోర్, ఆదిత్య మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్, కర్నూలు, విజయవాడ, తర్వాత భీమవరంలో నాలుగో బ్రాంచి ప్రారంభించామన్నారు. సామాన్యులకు కూడా కంచి పట్టు చీరలను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. పండుగల సందర్భంగా 21 శాతం వరకు డిస్కౌంట్ అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు, భీమవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఎవిఆర్.సభాపతి, భీమవరం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వబిలిశెట్టి వెంకటేశ్వరరావు, ఎంసి మాజీ ఛైర్మన్ ఎఎస్.రాజు, గాదిరాజు సత్యనారాయణరాజు, గూడూరి ఉమాబాల, మానేపల్లి నాగన్న బాబు, గుండు గిరి, శైలేష్‌కుమార్, గుండు సుధీర్, ప్రసాద్ పాల్గొన్నారు.

తారుమారు తక్కెడమారు..!

'తారుమారు తక్కెడమారు.. వీరివీరి గుమ్మడి పండు వీరి పేరేంటి' అనే చందంగా తయారైంది జిల్లాలో అధికార పార్టీ ఎంఎల్‌ఎ పరిస్థితి. ఎన్నికలు సమీపిస్తున్న వేళ నియోజకవర్గాల ఇన్‌ఛార్జుల మార్పు అధికార పార్టీ వైసిపిలో కలకలం సృష్టిస్తోంది. ఏలూరు జిల్లాలో చింతలపూడి, పోలవరం నియోజకవర్గాల్లో అభ్యర్థులను మారుస్తున్నట్లు వైసిపి అధిష్టానం ఆయా సిట్టింగులకు తేల్చిచెప్పడంతో జిల్లాలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. చింతలపూడి ఎంఎల్‌ఎ ఎలిజాను ఎంపీ స్థానం నుంచి బరిలోకి దిగాలనడం 'పొమ్మనలేక పొగబెట్టిన' చందంగా తయారైందని ఆ నియోజకవర్గ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. ఇక పోలవరం ఎంఎల్‌ఎ తెల్లం బాలరాజుకు టిక్కెట్ లేదంటూనే కొత్త అభ్యర్థి ఎవరో సూచించాలనడం ఆ అభ్యర్థి గెలుపు బాధ్యత ఆయనపైనే పెట్టినట్లుగా ఉందని వ్యాఖ్యానిస్తున్నారు. ఏలూరు, ఉంగుటూరు, కైకలూరుల్లోనూ అభ్యర్థులను మార్చే యోచనల్లో వైసిపి అధిష్టానం ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. అదే జరిగితే వైసిపి ఏలూరు జిల్లాలో కొత్త టీమ్‌తో బరిలోకి దిగుతున్నట్లే. ఏలూరులో మైనార్టీ అభ్యర్థికి టిక్కెట్ కేటాయిస్తే ఎలా ఉంటుందోనని.. అభిప్రాయాలు తీసుకుంటున్నట్లు సమాచారం. అదే జరిగితే జగన్ పార్టీ పెట్టకముందు నుంచి అనుచరులుగా ఉన్న తెల్లం బాలరాజు, ఆళ్ల నానికి మొండిచెయ్యి చూపుతారా లేక వేరే పదవులు కట్టబెడతారా అనేది చర్చనీయాంశమైంది. అలాగే ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ కూడా వచ్చే ఎన్నికల్లో బరిలోకి దిగే అవకాశం లేదనే ప్రచారం సాగుతోంది. ఈ క్రమంలో వీరిలో ఎవరినైనా ఎంపీ స్థానానికి బరిలోకి దింపుతారో, కొత్త అభ్యర్థిని రంగంలోకి తీసుకొస్తారో వేచిచూడాలి.

ఇక పశ్చిమగోదావరి జిల్లాలోనూ ఇన్‌ఛార్జుల మార్పుపై చర్చలు సాగుతున్నట్లు సమాచారం. ఆచంట, నరసాపురం సిట్టింగ్ ఎంఎల్‌ఎలను వేరే స్థానాలకు పంపే అవకాశం ఉందనే ప్రచారం సాగుతోంది. అయితే ఇప్పటికే క్షత్రియ సామాజిక తరగతికి మంత్రి పదవులు ఇవ్వకపోవడం, ఇతర కారణాల రీత్యా ఆ మార్పు ఉండదనే ప్రచారమూ మరోపక్క సాగుతోంది. ఇక పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా గుడాల గోపీని ఇటీవలే నియమించినా ఆయనకు టిక్కెట్ దక్కే అవకాశాలు లేవనే ప్రచారం ఉంది. ఇక్కడ మేకా శేషుబాబు, గుణ్ణం నాగబాబు అభ్యర్థిత్వాలు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే ఉండి టిక్కెట్ నామినేషన్ల ఘట్టం వరకూ సస్పెన్స్‌లో కొనసాగే అవకాశం ఉందని అక్కడి పరిశీలకులు చెబుతున్నారు. ఇక్కడ ఎంపీ అభ్యర్థిగా గోకరాజు కుటుంబం నుంచి ఉంటారనే అంచనాలున్నాయి. అయితే ఇక్కడ కూడా బలమైన అభ్యర్థిని బరిలోకి దింపేందుకు కసరత్తు చేస్తున్నట్లు ప్రచారం ఉంది. మొత్తంగా నియోజకవర్గ ఇన్‌ఛార్జీల మార్పు అధికార పార్టీలో ప్రకంపనలు సృష్టిస్తోంది. తెలంగాణ ఎన్నికల ఫలితాల తర్వాత వైసిపి అధినేత జగన్ సిట్టింగ్‌లను మార్చడం ద్వారా విజయబావుటా ఎగరేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు అర్థమవుతోందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

ఇక ప్రతిపక్ష టిడిపిలోనూ కొంత గందరగోళం నెలకొంది. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో పొత్తులో భాగంగా జనసేనకు ఏయే సీట్లు కేటాయిస్తారోననే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. ఆచంట, తణుకు, పాలకొల్లు సీట్లపై ఎటువంటి ఇబ్బందీ లేదు. ఉండి టిక్కెట్ సిట్టింగ్ ఎంఎల్‌ఎ మంతెన రామరాజుకు బదులు మాజీ ఎంఎల్‌ఎ వేటుకూరి వెంకట శివరామరాజు (శివ)కు కేటాయించే అవకాశాలు ఎక్కువ ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. ఇక నరసాపురం, తాడేపల్లిగూడెం, భీమవరం సీట్లలో కనీసం రెండైనా జనసేనకు ఇవ్వక తప్పదని తెలుస్తోంది. ఇదే జరిగితే ఆయా స్థానాల్లో టిడిపి ఆశావహుల పరిస్థితి అగమ్యగోచరంగా మారనుంది. ఏలూరు జిల్లాలో కైకలూరు, ఉంగుటూరు, ఏలూరు, దెందులూరు స్థానాల్లో పెద్దగా ఇబ్బంది లేదు. నూజివీడు, పోలవరం, చింతలపూడి స్థానాల్లో ఆశావహులు ఎక్కువగా ఉండటంతోపాటు గ్రూపుల బెడద కూడా ఉంది. ఈ క్రమంలో చింతలపూడి, పోలవరం నియోజకవర్గాల్లో ఏదోక సీటు జనసేనకు ఇచ్చే అవకాశం ఉందని, అలాగే ఉంగుటూరు, కైకలూరు సీట్లు సైతం జనసేనకు వదిలే అవకాశం ఉందనే ప్రచారం సాగుతోంది. దీంతో ఆయా ప్రాంతాల్లో ఆశావహుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. టిడిపి, జనసేన పొత్తులో జిల్లాలో ఎన్ని సీట్లు జనసేనకు కేటాయిస్తారనేది తేలితే టిడిపి శ్రేణులకు స్పష్టత వచ్చి హుషారుగా పని చేసే అవకాశం ఉందని పరిశీలకులు చెబుతున్నారు. ఏదేమైనా ఎన్నికలు సమీపిస్తున్న వేళ అటు అధికార పార్టీ వైసిపి, ఇటు ప్రతిపక్ష పార్టీ టిడిపిల్లోనూ ఒకింత గందరగోళ పరిస్థితులు ఉన్నాయనడంలో ఎటువంటి అతిశయోక్తీ లేదని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

-విఎస్ఎస్‌వి.ప్రసాద్

రైతుల ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యత : జెసి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యమిస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియ చేస్తుందని జెసి ఎస్.రామ్‌సుందర్‌రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఖరీఫ్ పంటకు సంబంధించి 4.21 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని ప్రాథమిక అంచనాగా ఉందన్నారు. 261 ఆర్‌బికెల ద్వారా ఇప్పటివరకు 47,324 మంది రైతుల నుంచి రూ.686.22 కోట్ల విలువైన 3.14 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. ధాన్యం విక్రయించిన తర్వాత సొమ్ములు చెల్లించేందుకు నిర్ణీత గడువు 21 రోజులు కాగా కేవలం మూడు నాలుగు రోజుల్లోనే రైతులకు ధాన్యం సొమ్ములు చెల్లించడం జరుగుతోందన్నారు. ఇప్పటివరకు 42,692 మంది రైతుల ఖాతాలకు రూ.619.87 కోట్లు జమయ్యాయని తెలిపారు. ఈ రెండు మూడు రోజుల్లో సేకరించిన 4,632 మంది రైతులకు సంబంధించి రూ.66.35 కోట్లు చెల్లింపులు చేయాల్సి ఉందన్నారు. త్వరలోనే వారి ఖాతాలకు ధాన్యం సొమ్ములు జమవుతాయని వివరించారు.

ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లులోని జివిఎస్‌విఆర్‌ఎం మున్సిపల్ పాఠశాలలో శనివారం జాతీయ రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం రాయపూడి భవానీప్రసాద్ మాట్లాడుతూ దేశపు ఐదో ప్రధాని చౌదరి చరణ్ సింగ్ పుట్టినరోజును కిసాన్‌దివాస్‌గా జరుపుకుంటున్నారు. చరణ్ సింగ్ పోరాటం వల్ల జమీందారీ వ్యవస్థ రద్దయి, రైతులకు రాయితీ రుణాలు, కౌలు రైతు చట్టం వచ్చిందని చెప్పారు. ప్రజలు అతనిని దేశపు రైతు విజేతగా కొనియాడతారని, దేశపు గ్రామీణ ప్రజలు దాదాపుగా 70 శాతం వ్యవసాయ రంగం పైన ఆధారపడుతున్నారని, వీరికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెట్టి వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహిస్తుందని చెప్పారు. అనంతరం స్వతంత్ర సమరయోధుడు ఉత్తమ రైతు వేశ్వ సుబ్బారావుకు ఘనంగా సత్కరించారు.

భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలని అఖిల భారత అగ్రగామి కిసాన్ సభ రాష్ట్ర అధ్యక్షులు లంక కృష్ణమూర్తి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ చట్టం కారణంగా గ్రామ ప్రజల స్థిరాస్తులైన వ్యవసాయ భూములు, పొలాలు, ఇళ్ల స్థలాలు ఎప్పుడైనా రెవెన్యూ అధికారులు ప్రయివేట్ వ్యక్తుల ఆస్తులను లాక్కోవటం గాని, వేరే వారి పేరు మీద మార్పడం గాని చేయవచ్చని, దీనిపై వారసత్వ యాజమాన్య హక్కు కోసం కోర్టుకు వెళ్లే హక్కును ప్రజలు కోల్పోతారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ జిఒను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

25 వరకు పెయింటింగ్ ప్రదర్శన

గణపవరం : ముంబై జహంగీర్ ఆర్ట్ గ్యాలరీలో ఈ నెల 19వ తేదీ నుంచి 25వ తేదీ వరకు పెయింటింగ్ ప్రదర్శన జరుగుతున్నట్లు పిప్పర గ్రామానికి చెందిన ప్రముఖ ఆర్టిస్టు బత్తుల రాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రఖ్యాత కళాకారులు చండీగఢ్‌కు చెందిన మదన్‌లాల్‌శర్మ వర్ణఝర్యాల్, లండన్ ఆధారిత చిత్ర నిర్మాత దర్శకులు సమీర్ పటేల్ హాజరవుతారని తెలిపారు. ప్రదర్శనలో వివిధ రాష్ట్రాలకు చెందిన ఆరుగురు ప్రముఖ కళాకారులు గీసిన పెయింటింగ్స్‌ను ఒకే చోట ప్రదర్శించనున్నట్లు తెలిపారు.

నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - ఉండి

నిరుపేదలకు, వృద్ధులకు, పారిశుధ్య కార్మికులకు ఉండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం కూనపరాజు అప్పలరాజు సీతమ్మ లయన్స్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వేగేశ్న అనంతలక్ష్మి, కన్నెగంటి దూడేకుల మాట్లాడుతూ సేవలోనే నిజమైన సంతృప్తి ఉందని, తోటి వారికి సహాయపడటంలో ఆనందం ఉందన్నారు. అనంతరం సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు కూనపరాజు రామరాజు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సభ్యులు గొట్టుముక్కల రాము ఆర్థిక సహకారంతో సుమారు వందమందికి దుప్పట్లు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు సత్తి బ్రహ్మారెడ్డి, సభ్యులు భూపతిరాజు హరినాథరాజు, సుబ్బరాజు, బొండాడ సూర్య బ్రహ్మానందం, రంగ ప్రసాద్‌రాజు, కాగిత మహంకాళి, పాలతీర్థపు నరసింహరావు, వేగేశ్న మహేష్‌వర్మ పాల్గొన్నారు.

వలవల మధుకు డాక్టరేట్

ప్రజాశక్తి - నరసాపురం టౌన్

మండలంలోని సీతారాంపురంలో స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్, టెక్నాలజీ అటానమస్ కళాశాలలో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్‌లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న వలవల మధుకు డాక్టరేట్ అవార్డు శ్రీసత్యసాయి యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ భోపాల్ వారితో ప్రదానం చేశారు. ఆప్టిమల్ లొకేషన్, రేటింగ్ ఆఫ్ డిజి విత్ ఇంప్రూవ్డ్ బయోజియోగ్రఫీ అంశంపై పరిశోధన గావించినందుకు ఈ అవార్డు వలవల మధుకు లభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.సురేష్‌కుమార్ తెలిపారు.

క్రీడలతో శారీరక ఆరోగ్యం

ప్రజాశక్తి - ఆచంట (పెనుమంట్ర)

క్రీడాకారులందరూ విధిగా ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో పాల్గొని శారీరక ఆరోగ్యాలను మెరుగుపరుచుకోవాలని తహశీల్దార్ దండు అశోక్, ఎంపిడిఒ పి.పద్మజ అన్నారు. పెనుమంట్ర హై స్కూల్ విద్యార్థులతో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారుల ప్రతిభను గుర్తించడమే ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు.

పాలకొల్లు : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఉద్దేశంతో సిఎం జగన్ ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ప్రవేశపెట్టినట్లు ఎస్‌సి కమిషన్ సభ్యులు చెల్లెం ఆనందప్రకాష్ చెప్పారు. పాలకొల్లు మున్సిపాలిటీ సారధ్యంలో శనివారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. మెయిన్ రోడ్డు ద్వారా గాంధీ బొమ్మ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.

ఆచంట : మండలంలోని వల్లూరు గ్రామ పంచాయతీలో ఆడుదాం ఆంధ్రాలో భాగంగా క్రీడలు ప్రోత్సహించే నిమిత్తం జిల్లా పరిషత్ స్కూలు విద్యార్థులతో శనివారం ర్యాలీ నిర్వహించారు. వల్లూరు గ్రామపంచాయతీ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు.

నరసాపురం టౌన్ : ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం నరసాపురం మున్సిపల్ కార్యాలయం నుంచి శివాలయం గాంధీజీ బొమ్మ వరకు 2కే రన్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నరసాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి వెంకటరమణ జయరాజు హాజరయ్యారు.

'బాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం'

ప్రజాశక్తి - ఉండి

టిడిపి అధినేత మాజీ సిఎం చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పొత్తూరి వెంకటేశ్వరరాజు, సీనియర్ నాయకులు జుత్తిగ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని వెలివర్రులో శనివారం నిర్వహించిన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో వారు మాట్లాడారు. తాము అధికారంలోకి వస్తే అంగన్వాడీలకు న్యాయం చేస్తామని తెలిపారు. ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు చంద్రబాబు నాయుడు అవసరం రాష్ట్రానికి ఉందని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి కిన్నెర వెంకన్న, నాయకులు సిద్ధరాజు, గురుగుబిల్లి వెంకట సత్యనారాయణ, గంగాధరరావు పాల్గొన్నారు.

కార్యక్రమంలో టిడిపి నేతలు

భీమవరంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

త్యాగం, దయ, శాంతి వంటి గుణాలు ఇతరుల పట్ల కలిగి జీవించడమే నిజమైన క్రిస్మస్ అని, ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఈ క్రిస్మస్ పండుగ అందరి జీవితాల్లో ఆనందాన్ని నింపాలని జిల్లా పౌర సంబంధాల అధికారి టి.నాగేశ్వరరావు ఆకాంక్షించారు. స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలోని జిల్లా సమాచార శాఖ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఆర్ఒ టి.నాగేశ్వరరావు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ చాలా ప్రత్యేకమైందన్నారు.

ప్రజాశక్తి ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

సమ్మె ఆపేది లేదు

12వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె

తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె శనివారంతో 12వ రోజుకు చేరుకుంది. సమస్యలు పరిష్కరించేవరకూ సమ్మె ఆపేది లేదని అంగన్‌వాడీలు స్పష్టం చేశారు.

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు డి.త్రిమూర్తులు, డి.నాగు, ఎం.ఆంజనేయులు, కృష్ణ పాల్గొన్నారు.

పెంటపాడు : తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె శనివారంతో 12వ రోజుకు చేరుకుంది. పెంటపాడులో అంగన్‌వాడీలు చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ యూనియన్ అధ్యక్షురాలు శ్యామలకుమారి, ఆర్.అనురాధ, సిఐటియు నాయకులు బంకురు నాగేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి పుల్లారెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆకుల నారాయణ, కడప ఆంజనేయులు, బుద్దాల నాని, మద్దాల పుత్రయ్య, గాది వెంకట్రావు, కృష్ణ పాల్గొన్నారు.

గణపవరం : అంగన్‌వాడీల సమ్మెకు రైతు సంఘం నాయకులు దండు రామలింగరాజు మద్దతు తెలిపారు. అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఝాన్సీలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శి ఎండి హసినాబేగం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ మండల నాయకులు బి.రామకోటి, కెవి.మహాలక్ష్మి, ధనలక్ష్మి, కల్యాణి, ఎస్.జయలక్ష్మి పాల్గొన్నారు.

ఆచంట (పెనుమంట్ర) : పెనుమంట్ర తహశీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన సమ్మెకు అంగన్‌వాడీ జిల్లా కార్యదర్శి డి.కల్యాణి, సహాయ కార్యదర్శి కానూరు తులసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కల్యాణి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కోడి శ్రీనివాసప్రసాద్, సాయి మహాలక్ష్మి, మౌనిక, సరస్వతి రేనీల, దుర్గా సూర్యకుమారి, భాగ్యలక్ష్మి, సరస్వతి, సూర్యప్రభ, సుశీల, శాంతి పాల్గొన్నారు.

పాలకొల్లు : తహశీల్దార్ కార్యాలయం వద్ద సమ్మెకు రైస్ మిల్లు కార్మికులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జవ్వాది శ్రీనివాస్, ఎం.శ్రీదేవి, బి.నాగలక్ష్మి, పి.పద్మ, ఎంఎ.నర్సమ్మ, జెపి.పద్మనాగలక్ష్మి, జి.ఝాన్సీరాణి, ధనలక్ష్మి, కె.సత్యవతి పాల్గొన్నారు.

ఆకివీడులో...

తాడేపల్లిగూడెం : స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ ప్రాజెక్టు అధ్యక్షురాలు డి.స్వరూపారాణి, సిఐటియు పట్టణ కార్యదర్శి కరెడ్ల రామకృష్ణ మాట్లాడారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రనంలో ప్రభారాణి, కనకమహాలక్ష్మి, వరలక్ష్మి, ప్రసన్న, గాయత్రి, వీరమ్మ, యడవల్లి వెంకన్న పాల్గొన్నారు.

మొగల్తూరు : అంగన్‌వాడీల దీక్షా శిబిరాన్ని ఆశావర్కర్లు సందర్శించి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దింట్లు, సారమ్మ, సీత, రేఖ శాంభవి, రాజి పాల్గొన్నారు.

అత్తిలి : స్థానిక కార్యాలయం వద్ద అంగన్‌వాడీల సమ్మెకు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బి.విజయ్‌కుమార్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కల్యాణి, జిల్లా సహాయ కార్యదర్శి కె.తులసి, కౌలు రైతు సంఘం నాయకులు కేతా గోపాలన్, సిఐటియు నాయకులు కర్రి ధర్మేంద్ర పాల్గొన్నారు.

పోడూరు : స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పిల్లి ప్రసాద్, ప్రాజెక్ట్ లీడర్ పీతల రాజమణి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జె.ఉమాదేవి, రాయుడు కుమారి పాల్గొన్నారు.

గణపవరంలో..

నరసాపురం టౌన్ : స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో దీక్షా శిబిరంలో అంగన్‌వాడీలు మెడలో ఎర్ర రిబ్బన్లు వేసుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు డి.విజయలక్ష్మి, కె.భోగేశ్వరి, జి.శివరంజని, ఆర్.ఏసమ్మ, జి.వెంకటలక్ష్మి, జి.ఝాన్సీ, లక్ష్మి, జి.రాజేశ్వరి, బి.వెంకటలక్ష్మి, సిఐటియు పట్టణ కార్యదర్శి పొన్నాడ రాము పాల్గొన్నారు.

ఉండి : స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీల సమ్మెకు సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి.గోపాలన్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీల మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎం.చైతన్య, డి.సత్యవేణి, అంగన్‌వాడీలు సిహెచ్.కుసుమ, ఝాన్సీ, జయశ్రీ, సిఐటియు మండల అధ్యక్షులు ధనికొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

పెనుగొండ : పెనుగొండ పంచాయతీ పార్కు వద్ద చేస్తున్న సమ్మెను ఉధృతం చేస్తూ జిల్లా అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ అధ్యక్షురాలు డి.కల్యాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా కల్యాణి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీల పెనుగొండ మండల అధ్యక్షురాలు కె.తులసి, సిఐటియు నాయకులు గంగా రావు, అంగన్‌వాడీలు నాగలక్ష్మి, పరమేశ్వరి, త్రివేణి, రాధ, పద్మ కుమారి, వెంకటలక్ష్మి ,దుర్గ తదితరులు పాల్గొన్నారు.

పెనుగొండలో...

ఆచంట : ఆచంట కచేరి సెంటర్‌లో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె శనివారం 12వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు సిఐటియు నాయకులు వెంకటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు సుర్నిడి వెంకటేశ్వరరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నాగిరెడ్డి గంగారం, మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు కేతా పద్మజ, అనంత, మండల కార్యదర్శి వద్దిపర్తి అంజిబాబు, మైలే విజయలక్ష్మి, కమల, మహేశ్వరి, శ్రీదేవి, నాగలక్ష్మి, వెంకటలక్ష్మి, సుజాతకుమారి పాల్గొన్నారు.

కాళ్ల : స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షల్లో అంగన్‌వాడీ టీచర్లు విప్లవ గీతాలు ఆలపించి పెద్దఎత్తున నినాదాలు చేశారు. ప్రభుత్వం జీతాలు పెంచాలని, గ్రాడ్యూటీ ఇవ్వాలని, సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండలాధ్యక్షులు గొర్ల రామకృష్ణ, కార్యదర్శి మండా సూరిబాబు, అంగన్‌వాడీ సెక్టార్ లీడర్స్ యడవల్లి చంద్రావతి, ఝాన్సీలక్ష్మీబాయి, కమల, రాజమణి, ఝాన్సీ, టీచర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు.



పెంటపాడులో...

ఆకివీడు : అంగన్‌వాడీల దీక్ష శిబిరంలో 20 మంది పాల్గొన్నారు. సిఐటియు నాయకులు కె.తనిటినాయుడు మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ తర్వాత సమ్మె మరింత ఉధృతం అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షులు పెంకే అప్పారావు, అంగన్‌వాడీ నాయకులు ఇరానీదేవి, వి.పైడేశ్వరి, కనకదుర్గ, సీతామహాలక్ష్మి, బేబిరాణి, ఎ.అమ్మాజీ, కె.కృష్ణకుమారి, పి.శివలక్ష్మి, జయకృష్ణవేణి పాల్గొన్నారు.

యలమంచిలి : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. దీక్షలో సిఐటియు మండల కార్యదర్శి దేవ సుధాకర్, నాయకులు రజిని, పద్మశ్రీ, దేవి పాల్గొన్నారు.

27 నుంచి ఇంటింటా సర్వే

ప్రజాశక్తి - భీమవరం రూరల్

కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించే సర్వే కార్యక్రమం విజయవంతం చేయాలని డిఎంహెచ్ఒ డాక్టర్ డి.మహేశ్వరరావు కోరారు. స్థానిక ఏరియా ప్రభుత్వాసుపత్రిలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం (ఎన్‌ఎల్‌ఇపి) ద్వారా కుష్టు వ్యాధిగస్తులను గుర్తించే కార్యక్రమం (ఎల్‌సిడిసి) ఈ నెల 27వ తేదీ నుంచి జనవరి 12వ తేదీ వరకు జరిగే ఇంటింటా సర్వే కార్యక్రమం విజయవంతంపై సంబంధిత అధికారులు, ఎన్‌జిఒలు, సిబ్బందితో డిఎంహెచ్ఒ సమీక్ష సమావేశం నిర్వహించారు. వ్యాధిని ప్రారంభదశలో గుర్తించి చికిత్స ఇస్తే అంగవైకల్యానికి దారి తీయదన్నారను. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె.శోభారాణి, అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.భానునాయక్, డిప్యూటీ పారా మెడికల్ అధికారి కెవి.శ్రీనివాసరావు, పారామెడికల్ అధికారి ఎం.రామకృష్ణ, డాక్టర్ డి.మల్లికార్జునరావు, జిడివి ఫౌండేషన్ గోగుల మండ రాజేష్ ఖన్నా, ఎన్‌జిఒలు, ఎఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, న్యాయవాదులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

నాగరాజును కలిసిన స్టీవెన్

ప్రజాశక్తి - అత్తిలి

వైసిపి జిల్లా పంచాయతీరాజ్ విభాగపు జిల్లా కార్యదర్శిగా ఎంపికైన గంటా నాగరాజును టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జిజెఎ స్టీవెన్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా స్టీవెన్ మాట్లాడుతూ నిబద్ధత, పార్టీ పట్ల అకుంటదీక్ష, పలు సేవా కార్యక్రమాలు, మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు నాయకత్వం పట్ల అచంచల విశ్వాసం అత్తిలి గ్రామాభివృద్ధితో పాటు మండలాభివృద్ధిలో కీలకపాత్ర పోషించడం వల్లే ఈ పదవికి ఎంపికయ్యారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వరిగేటి చంద్రరావు, కుసుమే రాజు, ఎం.దేవదాసు, రాజ్‌కుమార్, ప్రవీణ్ పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి - పోడూరు

మండలంలోని గుమ్మలూరు గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు బద్దే రావమ్మా(105) శనివారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందింది. ఆమెకు ఇద్దరు కుమారులు ఉన్నారు.

డిజిటల్ విద్యకు ప్రాధాన్యత

ప్రజాశక్తి - ఉండి

రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఇందులో భాగంగానే ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తుందని పాందువ్వ మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణరాజు అన్నారు. పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు సత్యనారాయణ రాజు అధ్యక్షతన ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతివిద్యార్థి ఈ ట్యాబ్‌లు ఉపయోగించుకుని పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలు ఇంటికి వెళ్లిన తర్వాత క్షుణ్ణంగా కూలంకషంగా అర్థం చేసుకోవడానికి బాగా ఉపయోగపడతాయన్నారు. అనంతరం పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి మాదాసి గోపీ పాల్గొన్నారు.

జగన్‌తో జార్జిబెనహర్

'వైసిపి గెలుపు కోసం పనిచేస్తా'

ప్రజాశక్తి - కాళ్ల

వైసిపి ఆవిర్భావం నుంచి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి వెంట నడుస్తూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తున్నానని వైసిపి క్రిస్టియన్ మైనారిటీ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి జార్జి బెన్‌హర్ అన్నారు. మండలంలోని జువ్వలపాలెంలో శనివారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడారు. వైసిపిలో అంకితభావంతో పని చేస్తున్న సాధారణ కార్యకర్తను గుర్తించి క్రిస్టియన్ మైనారిటీ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించడం అభినందనీయమన్నారు. ఈ అవకాశం కల్పించిన సిఎం జగన్‌కు, క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మేడిది జాన్సన్‌కి, వైసిపి ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, డిసిసిబి ఛైర్మన్ పివిఎల్.నరసింహరాజు కృతజ్ఞతలు తెలిపారు.

బిజెపి నిరంకుశ విధానాలపై సిపిఎం నిరసన

నరసాపురంలో...

ప్రజాశక్తి - నరసాపురం టౌన్

ప్రజాస్వామ్య వ్యవస్థకు నష్టం చేకూర్చుతున్న బిజెపి నియంతృత్వ విధానాన్ని ఖండిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ పార్లమెంటు సమావేశాల్లో 146 మంది ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడం దారుణమన్నారు. పార్లమెంట్‌లో దాడి ఘటనపై నోరు మెదపకుండా ప్రతిపక్షాల గొంతు నొక్కేయడం ఎంతవరకూ సమంజసమని ప్రశ్నించారు. కార్యక్రమంలో సిపిఎం నేతలు జల్లి రామ్మోహన్‌రావు, పొగాకు నారాయణరావు, పొన్నాడ రాము, పి.అప్పలనాయుడు, వాసా రామలింగం, బుడితి ఇజ్రాయిల్, అందే శ్రీను, జగన్, నాగరాజు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : ప్రజాస్వామ్యాన్ని, లౌకికతత్వాన్ని కాపాడాలని, రాజ్యాంగాన్ని గౌరవించాలని తాడేపల్లిగూడెం తాలూకా రైల్వే గూడ్స్ హెడ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు, ఉపాధ్యక్షులు సత్తి కోదండరామిరెడ్డి, పుల్లారెడ్డి, కర్రి సాయిరెడ్డి అన్నారు. ఈ మేరకు యూనియన్ వద్ద శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కర్సిబి రెడ్డి, ఆకుల నారాయణ, కడప ఆంజనేయులు, బుద్దాల నాని, మద్దాల పుత్రయ్య, గాది వెంకట్రావు, కృష్ణ యాంద్రపు కృష్ణ పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్రా'కు 2 వేల మంది క్రీడాకారులు

ప్రజాశక్తి - పాలకొల్లు

ఈ నెల 26వ తేదీ నుంచి జనవరి 10 వరకు పట్టణంలో జరిగే ఆడుదాం ఆంధ్రా పోటీల్లో రెండు వేల మంది క్రీడాకారులు పాల్గొంటారని పాలకొల్లు మున్సిపల్ ప్రత్యేక అధికారి డిఎస్.నారాయణరెడ్డి చెప్పారు. పాలకొల్లు మున్సిపల్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడా రు. పట్టణంలోని ఎఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బిఆ ర్ఎంవి హైస్కూల్లో పోటీలు జరుగుతాయని చెప్పారు. మొ త్తం 14 మంది పీడీలు ఆటలు ఆడించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఫస్ట్ స్టేజ్‌లో ఆడేందుకు 1525 కిట్లు వచ్చిన ట్లు చెప్పారు. తర్వాత నాణ్యమైన కిట్లు వస్తాయని చెప్పారు.

1,93,346 మంది ఓటర్లు

పాలకొల్లు నియోజకవర్గంలో ప్రస్తుతం 1,93,346 మంది ఓటర్లు ఉన్నట్లు చెప్పారు. ప్రస్తుతం 15,479 ఫిర్యాదులు వచ్చాయని, వీటిని పరిష్కరించాక ఈ నెల 27న ఫైనల్ ఓటర్ లిస్టు వస్తుందని చెప్పారు.

వైఎన్ కళాశాలలో వర్క్‌షాపు

ప్రజాశక్తి - నరసాపురం

స్థానిక వైఎన్ కళాశాల పీజీ సెమినార్ హాలులో నవ కల్పనలు, వ్యవస్థాపకత అభివృద్ధి సెంటర్, ఎలక్ట్రానిక్స్ డిపార్టుమెంట్ మైషో4అల్ సంస్థ సంయుక్తంగా వ్యవస్థాపకత అభివృద్ధి అంశంపై వర్క్‌షాపును నిర్వహించా రు. ఈ వర్క్‌షాపునకు కారీ జోహిన్ ఇంటర్నేషనల్ ప్రయివేట్ లిమిటెడ్ స్టార్టు-అప్ ఫౌండర్ డాక్టర్ జాన్‌విలియం కారీ మేడిది ముఖ్య అతిథిగా విచ్చేశారు. డాక్టర్ జాన్ విలియం తను చేసిన రెండు నవకల్పనలకు భారత రాష్ట్రపతి చేతులమీదుగా ఢిల్లీలో జరిగిన జి-20 సదస్సు సందర్భంగా మేనేజ్ అగ్రి స్టార్ట్ అప్ అవార్డు-2023ను పొందారు. డాక్టర్ జాన్ విలియం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మైషో4అల్ సంస్థ సిఇఒ ఎం.సునీల్, ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్.కనకారావు, కళాశాల డీన్ డాక్టర్ గంధం రామకృష్ణ, ఎంబిఎ విభాగాధిపతి డాక్టర్ ఆర్.పార్థసారధి, ఐక్యుఎసి కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎం.మాణిక్యరావు, ఇంటి ప్రభాకర్, ఎలక్ట్రానిక్స్ లెక్చరర్, కె.వినయ్ ఫణీంద్ర, కుమారి ఎస్ఎల్ఎన్.దుర్గాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో ఉజ్వల భవిష్యత్తు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సాంకేతిక విద్యా వనరులను సద్వినియోగం చేసుకుని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని చైల్డ్ రైట్స్ కమిషన్ మెంబర్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ అన్నారు. పెడతాడేపల్లిలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకులం పాఠశాలను ఎపి మహిళా కమిషన్ మెంబర్ బూసి వినీత, చైల్డ్ రైట్స్ కమిషన్ మెంబర్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ సందర్శించారు. విద్యార్థుల వసతి, ఆరోగ్య పరిస్థితి, ఆహారం అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రిన్సిపల్ రాజారావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో చైల్డ్ రైట్స్ కమిషన్ మెంబర్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు అన్ని సబ్జెక్టుల్లో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించుకోవాలన్నారు. మహిళా కమిషన్ మెంబర్ బూసి వినీత మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ప్రతాప్, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుజాత, సోషల్ వెల్ఫేర్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ముక్కోటి ఏకాదశి



స్వామివారి సన్నిధిలో ఎంఎల్‌ఎ రామరాజు, రాజకీయ నాయకులు

ప్రజాశక్తి - కాళ్ల

వైకుంఠ ద్వారం ద్వారా కాళ్లకూరు వెంకటేశ్వరస్వామివారిని దర్శించుకునేందుకు యాత్రికులు శనివారం తెల్లవారుజామునే భారీగా తరలివచ్చారు. జిల్లాలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రమైన స్వయంభూ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి కూడా యాత్రికులు పెద్ద సంఖ్యలో పోటెత్తారు. శనివారం ముక్కోటి ఏకాదశి దర్శనం కోసం తెల్లవారుజాము నుంచి ఆలయం యాత్రికులతో కిటకిటలాడింది. స్వామివారి ఉత్తర ద్వార దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు బారులు తీరారు. ఉండి ఎంఎల్ఎ మంతెన రామరాజు దంపతులు, డిఎన్ఆర్ కళాశాల అధ్యక్షులు గోకరాజు నరసింహరాజు, టిటిడి మాజీ బోర్డు మెంబర్ గోకరాజు రామరాజు దంపతులు, క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు, జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ భీమవరం పరిధి దేవాలయాల ఇన్‌స్పెక్టర్ దర్శించుకున్నారు. భీమవరం డిఎస్‌పి, సిఐ, కాళ్ల ఎస్ఐ, పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. దేవస్థానానికి విచ్చేసిన యాత్రికులకు దేవస్థానం ఆధ్వర్యంలో పులిహోర, మంచినీరు, చిన్నారులకు, వృద్ధులకు పాలు ఉచితంగా పంపిణీ చేశారు. కాళ్లకూరు గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొని భక్తులకు సహాయ సహకారాలు అందించారు. ఆలయ ఇఒ మోకా అరుణ్‌కుమార్, సిబ్బంది పాల్గొని భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేశారు.

ఆచంట : ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని కొడమంచిలి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో యాత్రికులు కిటకిటలాడారు. అనంతరం కొడమంచిలి పురవీధుల గుండా స్వామివారిని రథంపై ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక గురువు మానేపల్లి రామలింగేశ్వరశర్మ, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, మాజీ సర్పంచులు చిలుకూరి అబ్బారావు, చిలుకూరి వీరవెంకటసత్యనారాయణమూర్తి పాల్గొన్నారు.

పాలకొల్లు : ముక్కోటి ఏకాదశి సందర్భంగా పట్టణంలోని పలు ఆలయాలు ఉత్తర ద్వార దర్శనంతో రద్దీగా ఉన్నాయి. కాయగూరల మార్కెట్, కెనాల్ రోడ్డులోని వెంకటేశ్వర స్వామి ఆలయాలు ఉత్తర ద్వార దర్శనంతో కిటకిటలాడుతున్నాయి. క్షీర రామలింగేశ్వర స్వామి, శంభేశ్వర, పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయాలు యాత్రికులతో కిటకిటలాడాయి.

న్యాయవాదులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - నరసాపురం టౌన్

నరసాపురం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం నరసాపురం కోర్టుల్లో పనిచేస్తున్న న్యాయ సిబ్బందికి, న్యాయవాదులకు, న్యాయవాద గుమాస్తాలకు నరసాపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో బిపి డయాబెటిస్, హెచ్‌బి టెస్టులు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పదో అదనపు జిల్లా జడ్జి, సంస్థ ఛైర్మన్ పి.విజయదుర్గ, సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు, ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె.శ్రీనివాస్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కుమార్, ఉచిత న్యాయవాదులు సిహెచ్.వెంకటేశ్వరరావు, కొప్పినీడి చిట్టి పద్మజ పాల్గొన్నారు.

27 నుంచి మున్సిపల్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 27వ తేదీ నుంచి తలపెట్టిన రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బారాయుడు పిలుపునిచ్చారు. సమ్మె ప్రచారంలో భాగంగా ఆయన శనివారం తాడేపల్లిగూడెం విచ్చేశారు. ఈ సందర్భంగా మస్తరు పాయింట్ల వద్ద జరిగిన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్, ఏరియా కార్యదర్శి ఓసూరి వీర్రాజు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు మాట్లాడారు.

గాయత్రికి పలువురి అభినందన

ప్రజాశక్తి - పాలకొల్లు

స్థానిక ఛాంబర్స్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న మన్నే గాయత్రి ఈ నెల 26వ తేదీ నుంచి 28వ తేదీ వరకు చెన్నైలో జరగే దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల యువజనోత్సవాల్లో చదరంగం పోటీలకు ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం తరపున ప్రాతినిధ్యం వహిస్తుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా గాయత్రిని విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పద్మరాజు అభినందించారు. ఇటీవల గణపవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విశ్వవిద్యాలయ పరిధిలో నిర్వహించిన అంతర్ కళాశాలల చదరంగం పోటీల్లో గాయత్రి మొదటి స్థానంలో నిలిచి అంతర్ విశ్వవిద్యాలయాల యువజనోత్సవాల్లో భాగంగా చదరంగం పోటీల్లో పాల్గొనే అవకాశం సాధించిందన్నారు. గాయత్రిని కళాశాల ఛైర్మన్ కెవిఆర్.నరసింహరావు, కళాశాల సెక్రటరీ కలిదిండి రామరాజు, పీడీ బండారు అప్పారావు పాల్గొన్నారు.

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL (PRL DISTRICT JUDGE) AT KOTHAGUDEM
MATOP No. 84 OF 2023

BETWEEN:
Banoth Venkataiah ....Claim Petitioner
AND
Chettumala Manikya Rao and others ....Respondents

NOTICE

To
Chettumala Manikya Rao,
S/o.Devasahayam, age 26 years, Driver of Lorry, No.A-16/TJ-2479, R/o.Malleswaram of Chinthalapudi Mandal, Eluru District,
RESPONDENT NO.1.

Please take the notice that the above case is posted for your appearance on 28-12-2023 at about 10.30 AM. As such, you should appear in person or through an advocate, if fails is appear before the Hon'ble Court the matter will be decided ex-parte.

By order of the court.
Date:28-12-2023
Kothagudem
IMMADI RAVI
Advocate for Petitioner
Kothagudem